సంక్షేమం, అభివృద్ధికి వైఎస్ జగన్ ప్రాధాన్యం

- వైఎస్సార్ సీపీ నాయకుడు కత్తెర సురేష్‌కుమార్
- దోకిపర్రులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

మేడికొండూరు: రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని దోకిపర్రు సచివాలయం వద్ద బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందని చెప్పారు. గతంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వాలు చేయలేని పనులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలను చేరువ చేసినట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ అబ్బాస్, సచివాలయాల కన్వీనర్ ఉడతా ప్రభాకర్, ముత్యాల బాలస్వామి, ఈఓపీఆర్డీ పి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శి బందెల రమేష్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమం ఘనత జగనన్నదే

పొన్నెకల్లు(తాడికొండ): కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమం, అభివృద్ధిని చేరువ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదే అని వైఎస్సార్ సీపీ తాడికొండ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర రెడ్డి అన్నారు. గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నెకల్లు-1 సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గత 75 సంవత్సరాల పాలనలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేసి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేయడం దేశానికే ఆదర్శమన్నారు. గతంలో ఎన్నికల హామీలు అంటే కేవలం కాగితాలకే పరిమితమై అనంతరం చెత్తబుట్టలోకి వెళ్లేవని, కానీ నేడు అందుకు భిన్నంగా మాట ఇస్తే నెరవేర్చి తీరుతాడనే నమ్మకం కలిగించిన జగనన్న పాలనను చూసి దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి నూకతోటి మేరిమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు శంకర్ రెడ్డి, సీతారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న..

తాడేపల్లిరూరల్: పేద ప్రజల నమ్మకం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని మరోసారి పేద ప్రజలకు న్యాయం జరిగి వారి జీవితాల్లో మార్పు రావాలంటే ఆయన్ను మనందం ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి 2వ సచివాలయం రాజరాజేశ్వరి నగర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్పొరేషన్ డెప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజుతో కలసి సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గ గుడి బోర్డు మెంబర్ జక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సచివాలయ అడ్మిన్ శాంతి, వైఎస్సా ర్ సీపీ ప్రజా సంఘ నాయకులు అప్పికట్ల సంపూర్ణ పార్వతి, రోజా, బత్తుల దాసు, అనిల్, సురేంద్ర, జె.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వెంకటరామిరెడ్డి, శివ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో....

దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని సచివాలయం- 1లో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ డి.సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.అరుణ, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు హాజరై సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని చేశారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవరపల్లి వీరయ్య, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.రత్నం, సర్పంచి ఎస్.శ్రీవాణి, హరిణి, నాయకులు దాసరి వీరయ్య, షేక్ సుభాని, షేక్ మహబూబ్ సుభాని, పిల్లి ధర్మరత్నం, ఎన్.కోటేశ్వరరావు, జె.లోకేష్, టి.శ్రీనివాసరావు, షేక్ జానీబాషా, ఆర్.శంకర్, పంచాయతీ కార్యదర్శి డి.నవరాణి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కోసం మళ్లీ జగనే రావాలి

మంగళగిరి: రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమం అందాలన్నా మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే రావాలని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. నగరంలోని 6వ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్ అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. పథకాలను అందుకున్న ప్రజలు తమ కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి సీఎం వైఎస్ జగన్‌కు అండగా ఉంటామని చెబుతున్నారని పేర్కొన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన వైఎస్ జగన్‌కి అండగా ఉంటే మరలా అవే సంక్షమే పథకాలను అమలు చేసి మా బతుకులను మార్చుతారనే భరోసాతో ప్రజలంతా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని కోరుతున్నారని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరాజు, పార్టీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, జేసీఎ పట్టణ కన్వీనర్ ఎండీ ఫిరోజ్, నాయకులు సంకె సునీత, మల్లవరపు సుధారాణి, గుంటి విజయలక్ష్మి, కుంచాల కృష్ణ కిశోర్ పాల్గొన్నారు.

యర్రబాలెంలో...

యర్రబాలెం(మంగళగిరి): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరలా తిరిగి అందుకోవాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ అన్నపురెడ్డి బ్రహ్మార్జున రెడ్డి తెలిపారు. నగర పరిధిలోని యర్రబాలెం రెండో సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు లహరి, కోటిరెడ్డి, పార్టీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, దానబోయిన నాగయ్య, మేరిగ నాగేశ్వరరావు, షేక్ షఫీ పాల్గొన్నారు.


దోకిపర్రు గ్రామంలో జగనన్న అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న కత్తెర సురేష్ కుమార్


నుదురుపాడులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ


పొన్నెకల్లులో బోర్డు ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచి మేరిమ్మ


తాడేపల్లి పట్టణ పరిధిలోబ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


మంగళగిరిలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరాజు, గంజి చిరంజీవి


యర్రబాలెంలో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ బ్రహ్మార్జునరెడ్డి

ప్రజలందరి సంక్షేమమే జగనన్న ధ్యేయం

ఫిరంగిపురం: ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండలంలోని నుదురుపాడులోని సచివాలయం వద్ద బుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి అందిన సంక్షేమపథకాల లబ్ధి వివరాలు తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు.

ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి పేదలకు లబ్ధి చేకూరేలా చేశారన్నారు. నేడు ప్రతి పేదవారి కళ్లలో ఆనందం వెల్లువిరుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ షహేలానర్గీస్, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, సర్పంచి నాగమల్లేశ్వరి, చిట్టా అంజిరెడ్డి, అప్పిరెడ్డి, చౌడయ్య, సంజీవరెడ్డి, ఎం.సుధాకరరెడ్డి, ఐ. సీతారామిరెడ్డి, ఎం.పుల్లారావు, రామమోహన్‌రెడ్డి, ఐ.సుధాకరరెడ్డి, పి.వెంకటరెడ్డి, పి.సాంబయ్య, మస్తాన్‌వలి, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ సత్యానంద్ పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో సీజీహెచ్‌ఎస్‌ని ఉద్యోగులు వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

మంగళగిరి: ఎయిమ్స్‌లో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాన్ని అర్హులైన ఉద్యోగులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి(ఆర్కే) కోరారు. బుధవారం నగరంలోని ఆటోనగర్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ఉద్యోగులకు, పెన్షనర్స్, స్వాతంత్ర సమరయోధులకు కొరకు ఆరోగ్య పథకం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు.

స్పిన్నింగ్ మిల్లులో కార్మిక శాఖ అధికారుల తనిఖీ

16 మంది బాలకార్మికుల గుర్తింపు



మేడికొండూరు: మండల పరిధిలోని సిరిపురం రోడ్డులోని ఓ స్పిన్నింగ్ మిల్లులో బుధవారం బాలకార్మిక నియంత్రణ శాఖ అధికారులు దాడి చేశారు. మిల్లులో 16 మంది బాల కార్మికులను గుర్తించారు. బాలకార్మికుల నిబంధనల మేరకు లోబడి కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. బాలకార్మికులను గుంటూరు చైల్డ్ వెల్ఫేర్ ప్రొటక్షన్ శాఖ అధికారులకు అప్పగించారు. ఒడిశా నుంచి కొన్ని కుటుంబాలు కూలి పనుల కోసం తక్కువ కూలితో మధ్యవర్తుల ద్వారా బాలకార్మికులను ఇక్కడకు తీసుకొస్తున్నట్లు అధికారుల పరిశీలనలో వెల్లడైంది. తనిఖీల్లో యాంటి ఉమెన్ ట్రాఫిక్ ప్రొటక్షన్ ఏఎస్‌ఐలు బేబిరాణి, లక్ష్మి, పీసీలు బేబమ్మ, గాయత్రి, లేబర్ ఇన్‌స్పెక్టర్ దేవసేన, ఏఎల్వో రెడ్డి, చైల్డ్ అడ్వకసి ఫౌండేషన్ చైర్మన్ స్వర్ణలత, సరిత, జిల్లా లీగల్ సొసైటీ ప్యానల్ మెంబర్ కాళిదాసు, పాల్గొన్నారు.

బీమా కంపెనీల విశ్రాంత ఉద్యోగుల ఆందోళన

తెనాలి: స్థానిక బోసురోడ్డులోని ఓరియంటల్ ఇన్సూరెన్స్ కార్యాలయం ఎదుట బుధవారం జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల విశ్రాంత ఉద్యోగులు ఆందోళన చేశారు. రిజర్వుబ్యాంకు ఇతర కమర్షియల్ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌తో సమానంగా జనరల్ ఇన్సూరెన్స్ విశ్రాంత ఉద్యోగులకు కూడా ఇప్పుడున్న ఫ్యామిలీ పెన్షన్ సదుపాయాన్ని 30 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్రప్రభుత్వ ఆర్థిక శాఖతో సెప్టెంబరు నెల నుంచి సంప్రదింపులు జరుపుతున్నామని గాలి భూషణబాబు, యడ్లపల్లివెంకటేశ్వరరావు తెలిపారు. దీనితోపాటు పెన్షన్ అప్డేషను, జాతీయ పెన్షన్ పాలసీ సవరణలు కూడా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రదర్శన అనంతరం స్థానిక ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజరుకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



మంగళగిరి: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అందుకోలేని అనారోగ్య బాధితులు అప్పులు పాలు కాకుండా సీఎం సహాయనిధి వారి కుటుంబాలకు అండగా ఉంటోందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పేర్కొన్నారు. నగరంలోని ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి బాధితులకు రూ.5 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవి, పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

తాడికొండ: పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తాడికొండలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. తాడికొండ గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ ఖలీల్(27) ఉబ్బసం వ్యాధితో బాధపడుతూ ఇబ్బంది పడుతున్నాడు. మంగళవారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు బంధువులు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ జి.శ్రీనివాసరావు చెప్పారు.

'ఈద్గాపై ప్రతిపక్షాల విష ప్రచారం తగదు'

లక్ష్మీపురం: నగరంలో ఎంతో చారిత్రాత్మకమైన నగరంపాలెం ఈద్గాను కూలగొట్టి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తగదని జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు మస్తాన్ ఖండించారు. ఈద్గా స్థలాన్ని బుధవారం కమిటీ సభ్యులతో కలసి ఆయన సందర్శించారు. స్థలాన్ని ఎవరికీ కేటాయించలేదని, ఆక్రమణకు గురి కాకుండా వక్ఫ్‌బోర్డు అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటారని ఆయన చెప్పారు.

అత్యవసర చికిత్స విభాగం వద్ద మరుగుదొడ్ల నిర్మాణం

గుంటూరు మెడికల్: అత్యవసర చికిత్స విభాగం వద్ద మరుగుదొడ్లు నిర్మించనున్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ తెలిపారు. రెండు, మూడు రోజుల్లో నిర్మాణం చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అత్యవసర చికిత్స విభాగానికి సమీపంలో మార్చురి పక్కనే ఉన్న స్థలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజినీరింగ్ శాఖ అధికారులతో కలసి స్థల పరిశీలన చేసినట్లు చెప్పారు. రూ. 10 లక్షలతో పురుషులకు, మహిళలకు విడివిడిగా మరుగుదొడ్లు, స్నానపు గదులు ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని తెలిపారు.

జూదరుల అరెస్టు

పట్నంబజారు: పేకాట ఆడుతున్న వారిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. సీతమ్మ కాలనీలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న 18 మందిని నగరంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 50,150 స్వాధీనం చేసుకున్నారు.

హామీలిచ్చి ప్రజల్ని మోసగించిన చంద్రబాబు



నగరంపాలెం: పేదలకు సంక్షేమ పథకాల్ని అందించిన ఘనత సీఎం వై.ఎస్.జగన్‌దేనని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా పేర్కొన్నారు. 15వ డివిజన్‌లో బుధవారం జరిగిన 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో 700 హామీలిచ్చి ప్రజల్ని మోసగించిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మురళి, గుదే నాగేశ్వరరావు, కరీముల్లా పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోండి

తెనాలిఅర్బన్: పుస్తక పఠనంపై విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని వేజళ్ల వెంకట సుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో బుధవారం నీతి కథల పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి వేజళ్ల నవ్య, సభ్యులు శ్రీదేవి, ఉపాధ్యాయులు బాలనర్సయ్య, అర్జున్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి: నగర పరిధిలోని నిడమర్రు ఎస్సీ కాలనీలో చేపట్టిన అభివృద్ధి పనులను డిసెంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) సూచించారు. ఎస్సీ కాలనీలో పనులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కాలనీలో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం, అంగన్‌వాడీ కేంద్రాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవి, నగర పాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, స్థానిక నాయకులు ఎం. బుజ్జి, జె.నాగిరెడ్డి, కె.ప్రభుదాసు, బి.నరసయ్య పాల్గొన్నారు.


నిడమర్రు ఎస్సీ కాలనీలో రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

కుల గణన సమర్థంగా నిర్వహించాలి

డీఎల్‌డీఓ పద్మావతి

మంగళగిరి: కుల గణన సమర్థంగా నిర్వహించాలని డీఎల్‌డీఓ పద్మావతి కోరారు. స్థానిక రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు కళావేదికలో కులగణనపై అధికారులకు, సిబ్బందికి శిక్షణ శిబిరం బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కుల గణనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయి పర్యటించి వివరాలను తప్పకుండా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సందర్శించి పూర్తి వివరాలు నమోదు చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన లెక్కింపు ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణన నిర్వహించే సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలతో జాబితాలు రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరాజు, టౌన్ ప్లానింగ్ సీపీఓ కె.అశోక్‌కుమార్, ఏసీపీ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎల్‌డీఓ పద్మావతి

మహాధర్నాను జయప్రదం చేయండి

తాడేపల్లిరూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కర్షక, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహించనున్న మహాధర్నా జయప్రదం చేయాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు పిలుపునిచ్చారు. మంగళగిరి రైతు సంఘం కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. శివశంకరరావు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్న ప్రధాన మంత్రి పంటల బీమా పథకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర ప్రభుత్వ రంగ పంటల భీమా సంస్థను ఏర్పాటు చేయాలని కోరారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పునరావాసం కల్పించాలని అన్నారు. ఈనెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే మహాధర్నాకు రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు వి.భారతి, జి.నాగేశ్వరరావు, బి.జానారెడ్డి, ఎ. సాంబిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎ.ప్రకాష్‌రావు, బి.సత్యమారెడ్డి, ఎస్.రామిరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు


శివనామావళి- గీతమాలిక పుస్తకావిష్కరణ

తెనాలిటౌన్: కార్తిక మాసంలో శివభక్తులకు శివనామావళి- గీతమాలిక పుస్తకాన్ని కానుకగా ఇస్తున్నట్లు వైద్యురాలు డి.శారద పేర్కొన్నారు. కొత్తపేటలోని ఒక ఫంక్షన్ హాలులో బుధవారం శ్రీశైల భక్త సేవాసమితి తెనాలి ఆధ్వర్యంలో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు పొన్నపల్లి గోపాలకృష్ణమూర్తి రచించిన శివనామావళి- గీతమాలిక పుస్తకాన్ని డాక్టర్ శారద, రచయిత గోపాలకృష్ణమూర్తి, సేవాసమితి సభ్యులు ఆవిష్కరించారు. సభకు సేవాసమితి అధ్యక్షుడు ఎ.వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ శారద మాట్లాడుతూ కరోనా సమయంలో వైద్యుడిగా చేసిన సేవలను పలువురు అభినందిస్తున్నారన్నారు. విలువలతో ధర్మాన్ని విడనాడకుండా సేవా కార్యక్రమాలను ఊపిరిగా చేస్తున్నామని చెప్పారు. సత్యం, ధర్మాన్ని ప్రకటించాలంటే ధైర్యం కావాలని పేర్కొన్నారు. రచయిత గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ శివుని పూజించే వారికంటే భక్తులకు సేవచేయడమే శివునికి ఎంతో ఇష్టమన్నారు. సేవాసమితి వారు శివరాత్రి రోజు శ్రీశైలంలో అన్నదానం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. గురువులతో సంభాషించి, అనుమతి తీసుకుని శివసహస్రనామాలు, అష్టోత్తర నామాలనుంచి కొన్ని సేకరించి శివనామాళి గీతమాలిక పుస్తకం తయారు చేశామన్నారు. కార్తికమాసంలో భక్తులకు అందించాలనే ప్రయత్నం సఫలీకృతమైందన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయినాల మల్లేశ్వరరావు కార్తికమాస విశిష్టతను వివరించారు. కార్తికమాసంలో 30 రోజులు అనేక కార్యక్రమాలు చేయడం ఆరోగ్యదాయకమన్నారు. సేవాసమితి అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు ఎం.మల్లికార్జునరావు, సెక్రటరీ పరిమి గోవర్ధన్, కోశాధికారి కోన బ్రహ్మానందం, ముఖ్యకార్యకర్తలు కొడాలి భారతి, వెంపటి రవీంద్ర, శాంతకుమారి, నాగసుధాకర్, ప్రసాద్, వెంపటి సత్యనారాయణ, లక్కరాజు సాయి పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ శారద, గోపాలకృష్ణమూర్తి, వెంకటసుబ్బయ్య

ఫార్మసీ వారోత్సవాల్లో ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

గుంటూరు ఎడ్యుకేషన్: అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో బుధవారం 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం కళాశాలలోని వివిధ విభాగాల వారీగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని గురించి వివరించారు. ఈ ఏడాది భారతీయ ఔషధ మండలి ప్రతిపాదించిన ''జాయిన్ ఫార్మాసిస్ట్స్ టు ఎన్స్యూర్ పేషెంట్ సేఫ్టీ' అనే నినాదంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా షా బుక్ హౌస్ ఆధ్వర్యంలో జి. సురేష్ బాబు సహకారంతో ఫార్మసీ పుస్తక ప్రదర్శనతో పాటు లియో గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సహకారంతో విదేశీ విద్యపై అవగాహన కల్పించారు. యూఎస్ఏ, కెనడా, యూకేల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవకాశాలు, అర్హతలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ కె. రవికుమార్, ఫార్మాడీ డైరెక్టర్ పి. సీతారామయ్య పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు రెడ్‌క్రాస్ సాయం

తెనాలి: కొల్లిపర మండలంలోని మున్నంగి గ్రామంలో మూడురోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు సరిపడిన స్టీలు సామగ్రి, వస్త్రాలు, దుప్పట్లు, టూత్‌పేస్ట్, సబ్బులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కార్యాలయంలో అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ, తెనాలి చైర్‌పర్సన్ ముమ్మనేని భానుమతి ఆధ్వర్యంలో మున్నంగి గ్రామానికి చెందిన తుమ్మ సుజాత, ఈద సామ్రాజ్యంకు అందించారు. వైఎస్సార్ సీపీ నాయకులు దేసు శ్రీనివాస్, అక్కిదాసు కిరణ్, కృష్ణారావు, రెడ్‌క్రాస్ కోశాధికారి నాళం శ్రీమన్నారాయణమూర్తి పాల్గొన్నారు.